నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 20 డిసెంబర్ 2023 WEDNESDAY, DECEMBER 20, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 8



సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందానికి స్వాగతం పలుకుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

# బదిలీల గుబులు!

ఉమ్మడి మెదక్ జిల్లాలో అధికారుల బదిలీలకు రంగం సిద్ధమవుతున్నది. ఏండ్ల తరబడి ఒకే దగ్గర పనిచేసిన జిల్లా, మండల స్థాయి అధికారుల బదిలీలు తప్పవనే చర్చ జోరుగా వినిపిస్తున్నది. మెదక్ జిల్లా ఎస్పీ రోహిణిని హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగా, సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతను హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా రెండు రోజుల కిందట ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు నచ్చిన అధికారులను తెచ్చుకునే పనిలో నేతలు ఉన్నారు. ఏ అధికారి ఎన్ని ఏండ్ల నుంచి పని చేస్తున్నారు. ఎవరెవరు ఎక్కడ పని చేస్తున్నారని ఇటీవల సిద్దిపేట జిల్లా స్థాయి అధికారుల రివ్యూ మీటింగ్‌లోనే జిల్లాకు చెందిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. నూతన సంవత్సరంలో ఒక దాని తర్వాత ఒక ఎన్నిక వచ్చే అవకాశం ఉండడంతో ప్రస్తుతం ఉన్న జిల్లా యంత్రాంగాన్ని యథావిధిగా కొనసాగిస్తారా..? లేక బదిలీలు చేస్తారా..? అనే చర్చ ఉద్యోగ వర్గాల్లో జోరుగా నడుస్తున్నది. దీంతో అధికారుల్లో బదిలీల గుబులు పట్టుకుంది.

- సిద్దిపేట, డిసెంబర్ 19
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)




8




సిద్దిపేట కలెక్టరేట్ ముఖద్వారం

విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాలి

# మెరుగైన విద్యతోనే బంగారు భవిష్యత్

సెంటర్ స్ప్రెడ్‌లో..

బోధనకు సాంకేతికత తోడైతే అద్భుత ఫలితాలు

న్యాక్ పీర్ టీం చైర్మన్ హోసియార్ దామి

ముగిసిన న్యాక్ బృందం సందర్శన

**గొప్ప సమాజ నిర్మాణ బాధ్యత** అధ్యాపకులదే అని న్యాక్ పీర్ టీం చైర్మన్ హోసియార్ దామి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వరుసగా రెండో రోజు మంగళవారం న్యాక్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా హోసియార్ దామి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే విధంగా మెరుగైన విద్య అందించాలన్నారు.బోధనకు సాంకేతికత తోడైతే అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు.

- సిద్దిపేట టౌన్, డిసెంబర్ 19

# దివ్యాంగుల మనోధైర్యం గొప్పది

సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సెంటర్ స్ప్రెడ్‌లో..

ఉత్సాహంగా దివ్యాంగుల క్రీడాపోటీలు



దివ్యాంగుడితో క్యారమ్స్ ఆడుతున్న సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

దివ్యాంగులు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. వారి మనోధైర్యం, ఆత్మస్థైర్యం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మంగళ వారం సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతికూలతలను అధిగమిస్తూ అసమాన విజయాలను సాధించే దివ్యాంగులు ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారన్నారు. - సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 19

# లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

సంగారెడ్డి డీఆర్వో నగేశ్

జిల్లా ఉన్నతస్థాయి అధికారులు, బ్యాంకర్లతో సమావేశం

6




సంగారెడ్డిలో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో నగేశ్

సంగారెడ్డిలో వీల్‌చైర్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులు

